


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




### 11న టీడీఎల్పీ సమావేశం
## 12న చంద్రబాబు ప్రమాణ స్వీకారం

అమరావతి: కొత్తగా ఎన్నికైన టీడీపీ ఎమ్మెల్యేల సమావేశం ఈ నెల 11న జరగనుంది. ఆ సమావేశంలో టీడీఎల్పీ నేతగా చంద్రబాబుని ఎన్నుకుని గవర్నర్‌కు సమాచారం ఇస్తారు. 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తారు. వేదికను ఇంకా ఖరారు చేయలేదు. ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీ సహా వివిధ పార్టీల నేతల్ని ఆహ్వానిస్తున్నారు.

# ఇకపై మారిన చంద్రబాబును చూస్తారు

### పార్టీ ఎంపీల సమావేశంలో టీడీపీ అధినేత స్పష్టీకరణ



- రాష్ట్ర ప్రయోజనాల కోసమే కృషి చేయాలి
- అధికారాన్ని బాధ్యతగా తీసుకోవాలి
- పదవులు శాశ్వతం కాదు
- కార్యకర్తల కష్టం, త్యాగం వల్లే ఈ విజయం
- వారికి న్యాయం చేయటం మన బాధ్యత

- వివరాలు 2 లో..



## నా కోసం ట్రాఫిక్ ఆపొద్దు

- సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు
- భద్రతా సిబ్బందికి చంద్రబాబు ఆదేశం
- కాన్వాయ్ దగ్గరికి వచ్చినపుడు కొద్దిసేపు వాహనాలు నియంత్రిస్తే చాలు

- వివరాలు 3 లో..

## పొలిటికల్ పెన్‌కౌంటర్



ఓడినోళ్ళు గెలిచినోళ్లతో తాడేపల్లి కార్యాలయంలో మాజీ సీఎం జగన్ పార్టీ వైఫల్యాన్ని సమీక్షించారు. ఎలాంటి ఆపద వచ్చినా వైసీపీ శ్రేణులను రక్షించుకుంటామంటూ జగన్ మాటిచ్చారట.

ఫ్యాను పార్టీ ఆఫీసుకు
పడనుందట తాళము!
జగను క్యాంపు డేరాకు
తరలనుంది మేళము!!

పాలనపై దృష్టి పెట్టె
అప్రతిహత కూటమి!
పొగిలి జగను ఏడ్చుచుండె
దిగమింగుతు ఓటమి!

దాదులతో వెలరేగెను
ఫ్యానుపార్టి మూకలు!
రాకపోదు ఒకరోజు
కత్తిరించ తోకలు!?

ఓటమినే సమీక్షించె
మింగలేక కక్కలేక!
వైసీపీ రగులుతోంది
బతుకులేక.. చావలేక!!

-మహాదేవ

## తెలుగుదేశం ఘన విజయంలో లోకేష్ పాత్ర

- యువగళంతోనే మొదలైన ప్రజాతిరుగుబాటు
- అన్నీ తానై అరాచకశక్తులకు ఎదురొడ్డి...!
- యువగళం స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం

3



### జగన్ భక్త అధికారులకు..
## చంద్రబాబు నివాసంలోకి నో ఎంట్రీ!

- సీఐడీ చీఫ్ సంజయ్, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్‌ను గేటు వద్దే ఆపేసిన సిబ్బంది
- గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికీ అదే పరాభవం
- అనుమతి లేనందున వెనుదిరిగిన వైనం
- ఫోన్‌లో అపాయింట్‌మెంట్ కోరిన కొల్లి రఘురామిరెడ్డికి చుక్కెదురు

5



### 9న ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం

- సాయంత్రం ఆరు గంటలకు ముహూర్తం
- నేడు ఎన్డీయే నేతల భేటీ
- మంత్రివర్గ కూర్పుపై కసరత్తు

2

### చేసిన నిర్వాకం చాలు.. ఇక దయచేయండి

- సెలవుపై వెళ్లాలంటూ సీఎస్‌కు ప్రభుత్వ ఆదేశం
- 40 మంది సలహాదారుల తొలగింపు

5

### టీచర్ల బదిలీల్లో అవినీతికి అడ్డుకట్ట
- అశోక్‌బాబు

2

### 13 వరకు పిన్నెల్లిని అరెస్ట్ చేయొద్దు
- మధ్యంతర ఉత్తర్వులు మరో వారం పొడిగించిన హైకోర్టు

2

చైతన్యరథం

## 9న ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం

- సాయంత్రం ఆరు గంటలకు ముహూర్తం
- నేడు ఎన్డీయే నేతల భేటీ
- మంత్రివర్గ కూర్పుపై కసరత్తు

న్యూఢిల్లీ: మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారయ్యింది. ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు ఆయన చేత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఆయనతోపాటు కొంతమంది మంత్రుల చేత కూడా ప్రమాణస్వీకారం చేయించనున్నారు. బుధవారం జరిగిన ఎన్డీయే సమావేశంలో ప్రధాని మోదీనే తమ నేతగా ఏకగ్రీవంగా కూటమి నేతలు ఎన్నుకున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశంలోనే ఎన్డీయే భాగాస్వామ్యపక్షాలకు ఎన్నిమంత్రి పదవులు ఇవ్వాలి,ఏఏ మంత్రి పదవులు ఇవ్వాలనే చర్చ కూడా సాగినట్లు తెలిసింది. కాగా ఈరోజు బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో తమ నేతగా నరేంద్రమోదీని ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు. అనంతరం ఎన్డీయే నేతల సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో మంత్రివర్గ కూర్పు, శాఖల కేటాయింపుపై చర్చించనున్నారు. ముఖ్యంగా ఎన్డీయే కూటమిలో కీలక భాగాస్వాములుగా ఉన్న టీడీపీ,జెడి(యు)తోపాటు జేడీ ఎస్,ఎల్‌జేపీ, శివసేన పార్టీలు మంత్రుల కేటాయింపుపై కొన్ని ప్రతిపాదనలు బీజేపీ ముందు పెట్టినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రతిపాదనలు ఏంటీ అనేది అధికారిక సమాచారం లేదు. ఈరోజు జరిగే ఎన్డీయే సమావేశం తర్వాత ఏ పార్టీకి ఎన్ని మంత్రి పదవులు ఇస్తారు, ఎవరికి ఏఏ శాఖలు ఇస్తారు అనేది స్పష్టత వచ్చే అవకాశముంది. ఎన్డీయే నేతల సమావేశం తర్వాత కూటమి ఎంపీలతో సమావేశం ఉంటుంది. దాని తర్వాత ఎన్డీయే నేతలంతా వెళ్లి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలుస్తారు.తమకు మెజార్టీఉన్నందున ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరతారు. కాగా రాష్ట్రపతి భవన్‌లో మంత్రివర్గ ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈసారి ప్రధాని మంత్రిగా మూడోసారి మోదీ ప్రమాణస్వీకారానికి పొరుగున ఉన్న దేశాధినేతలను ఆహ్వానించారు. ఇప్పటికే బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే ప్రమాణస్వీకారోత్సవానికి వస్తామని చెప్పారు. నేపాల్, భూటాన్, మాల్దీవులు, మారిషష్ దేశాధినేతలకు కూడా ఆహ్వానాలు వెళ్లాయి. ముందు శనివారమే ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం చేస్తారని అనుకున్నప్పటికీ అది ఆదివారానికి వాయిదా పడింది.

## 'థాంక్యూ వెరీ మచ్ అమ్మా'!

*ఎన్టీఆర్‌కు బదులిచ్చిన చంద్రబాబు*

అమరావతి: ఎన్నికల్లో ఘనవిజయం సాధించినందుకు అభినందనలు తెలిపిన జూనియర్ ఎన్టీఆర్‌కు టీడీపీ అధినేత చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. థాంక్యూ వెరీ మచ్ అమ్మా. అంటూ జూనియర్ ఎన్‌టీఆర్‌కు ఎక్స్‌లో బదులిచ్చారు.అలాగే తనకు శుభాకాంక్షలు తెలిపిన రజనీకాంత్, మహేష్‌బాబు, రామ్‌చరణ్, వెంకటేష్, సోనూసూద్, తదితర సినీ ప్రముఖులకు చంద్రబాబు ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా తనకు అభినందనలు తెలిపిన బీజేపీ జాతీయ నేతలు జేపీ నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కూడా చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

## 13 వరకు పిన్నెల్లిని అరెస్ట్ చేయొద్దు

*- అరెస్ట్ నుంచి రక్షణ మరో వారం పొడిగించిన హైకోర్టు*

అమరావతి: మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ గతంలో జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర హైకోర్టు మరో వారంరోజులు పొడిగించింది. కేసు తదుపరి విచారణ వచ్చే గురువారానికి (13వ తేదీ) వాయిదా వేసింది. అప్పటి వరకూ పిన్నెల్లిని అరెస్ట్ చేయొద్దని పోలీసులను ఆదేశించింది. మే13న పోలింగ్ జరుగుతుండగా అనుచరులతో కలిసి మాచర్ల నియోజక వర్గంలోని పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలోకి దూసుకెళ్లిన పిన్నెల్లి.. ఈవీఎంను ఎత్తి నేలకేసి కొట్టి ధ్వంసం చేశారు. వీవీపాట్‌ను కూడా బద్దలుగొట్టారు. ఇందుకు సంబంధించిన వీడియో వెలుగులోకి రావడం, ఈవీఎం ధ్వంసం సహా మూడు హత్యాయత్నం కేసులు నమోదు కావడంతో సోదరులతో కలిసి పరారయ్యారు. పోలీసులు ఆయన కోసం గాలిస్తుండగా హైకోర్టును ఆశ్రయించి అరెస్ట్ నుంచి 6వ తేదీ వరకు తాత్కాలిక ఉపశమనం పొందారు.

# ఇకపై మారిన చంద్రబాబును చూస్తారు

### పార్టీ ఎంపీల సమావేశంలో టీడీపీ అధినేత స్పష్టీకరణ

- రాష్ట్ర ప్రయోజనాల కోసమే కృషి చేయాలి
- అధికారాన్ని బాధ్యతగా తీసుకోవాలి
- పదవులు శాశ్వతం కాదు
- కార్యకర్తల కష్టం,త్యాగం వల్లే ఈ విజయం
- వారికి న్యాయం చేయటం మన బాధ్యత



అమరావతి(చైతన్యరథం):చంద్రబాబు మారరు అనే అపవాదు నాపై ఉంది... కానీ ఇక అలా ఉండదని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఇకపై మారిన చంద్రబాబును చూస్తారన్నారు. ఏదేమైనా రాష్ట్ర ప్రయోజనాలే మనందరి ప్రథమ కర్తవ్యం కావాలని టీడీపీ తరఫున కొత్తగా ఎన్నికైన ఎంపీలకు చంద్రబాబు సూచించారు. స్టేట్ ఫస్ట్ అనేదే తమ నినాదం అని, దీన్ని దృష్టిలో పెట్టుకొనే ఎంపీ లందరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం గురువారం ఉండవల్లి లోని చంద్రబాబు నివాసంలో జరిగింది. అందుబాటు లో ఉన్న పలువురు ఎంపీలు ఈ సమావేశానికి ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఇతర ఎంపీలు జూమ్ కాల్ ద్వారా పాల్గొన్నారు. ముందుగా ఎంపీలందరికీ చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన ఎంపీలకు కీలక సూచనలు చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎవరూ ఆకాశంలో ఎగరొద్దని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన విజయాన్ని బాధ్యతగా సమాజ సేవ చేసేందుకు వినియోగించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోని వైసీపీ ఎంపీలు.. గత ఐదేళ్లు పాటు జగన్ కేసుల మాఫీ అజెండాతోనే ఢిల్లీలో పైరవీలు చేశారన్నారు.

కానీ, మన కర్తవ్యం వేరు అని టీడీపీ ఎంపీలకు చంద్రబాబు సూచించారు. అందుకు తగ్గట్లుగానే పార్లమెంట్‌లో కృషి చేయాలన్నారు. ముందు ప్రజాస్వామ్య వ్యవస్థల్ని గౌరవించాలని.. ఆ తరువాతే మనం అని చంద్రబాబు అన్నారు. వ్యవస్థలకు అతీతంగా ఎవరు వ్యవహరించినా.. ఆ వ్యవస్థే తిరిగి కాటేస్తుందన్నారు. ఈ విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలని సూచించారు. పదువులు శాశ్వతం అని ఎవరూ అనుకోవద్దని హెచ్చ రించారు. ముఖ్యమంత్రిగా తన ప్రమాణ స్వీకారానికి మోదీని ఆహ్వానించామని.. ఆయన వచ్చేందుకు సాను కూలంగా స్పందించారన్నారు.

కాగా, ఎంపీల సమావేశంలో టీడీపీ అధినేత చంద్ర బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక నుంచి మీరు మారిన చంద్రబాబును చూస్తారన్నారు. బ్యూరోక్రాట్‌ల పాలన ఇక ఎంతమాత్రం ఉండదన్నారు. 'చంద్రబాబు మారరు అనే అపవాదు నా మీద ఉంది. ఇకముందు అలా ఉండదు. మీరే ప్రత్యక్షంగా చూస్తారు. ఎంపీలు అందరు తరచూ వచ్చి కలవండి. నేను బిజీగా ఉన్నా కూడా మాట్లాడతాను.

టీడీపీ కార్యకర్తలు, నేతలు ఈ ఐదు సంవత్సరాల నా కోసం ప్రాణాలు ఇచ్చారు. పీక మీద కత్తి పెట్టినా జై టీడీపీ, జై చంద్రబాబు అన్నారు. అధికార పార్టీ పత్తిడికి ఎవరూ తలొగ్గలేదు. ఇకనుంచి ప్రతి అంశం నేను వింటాను.. నేనే చూస్తాను. ఇక ముందు రాజకీయ పరిపాలన ఉంటుంది. అందరూ కలిసి పని చేయాలి. ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా కలిసి పనిచేయాలి. ఎవరి హద్దులు ఏమిటో నేను స్పష్టంగా చెపుతాను. అందరూ ఎవరి పరిధిలో వారు పని చేయాలి. అందరం కలిసి కార్యకర్తలు, నేతలకు న్యాయంచేయాలి.

ఈ ఐదు సంవత్సరాలు కార్యకర్తలు, నేతలు పడిన ఇబ్బందులు నాకు చాలా మనోవేదన కలిగించాయి. వారి కష్టం, వారి త్యాగం, కృషి వల్లనే ఈ రోజు పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ నెల 12వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తాను. ఈ సారి ఎన్నికైన ఎంపీల టీమ్ చాలా బాగుంది. గతంలో ఎర్రన్నాయుడు ఉన్నప్పుడు ఇటువంటి టీమ్ ఉంది. ఈ టీమ్ ఢిల్లీలో రాష్ట్ర ప్రయోజనాల కోసం బాగా పని చేయాలని చంద్రబాబు సూచించారు. కాగా శక్రవారం ఢిల్లీలో జరిగే ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశానికి కూటమిలో భాగమైన టీడీపీ ఎంపీలందరూ హాజరుకానున్నారు. నియోజకవర్గాల్లో ఉన్న ఎంపీలు నేటి రాత్రికి ఢిల్లీ చేరుకోనున్నారు.

# టీచర్ల బదిలీల్లో అవినీతికి అడ్డుకట్ట: అశోక్‌బాబు

- 1800 వందల అక్రమ బదిలీలను అడ్డుకున్నాం
- స్టాఫ్ నర్సుల నియామకాల్లోనూ అవినీతి
- అవినీతి అధికారులు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు
- డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులు రాష్ట్రం నుండి పారిపోయే ఎత్తుగడ
- ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక ఫైళ్లను మాయం చేసే యత్నం
- ఈ ప్రయత్నాలను అడ్డుకున్నాం

అమరావతి(చైతన్యరథం): అవినీతి, పైరవీలతో కూడుకున్న టీచర్ల బదిలీలను అడ్డుకున్నామని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు అన్నారు. అవినీతిలో కూరుకుపోయిన, వైసీపీతో అంటకాగిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో అశోక్‌బాబు మాట్లాడుతూ కేంద్రం నుండి డిప్యూటేషన్‌పై వచ్చి.. వైసీపీ అవినీతి, అరాచకాలకు సహకరించిన కొంత మంది అధికారులు రాష్ట్రం నుండి పారి పోవాలని యత్నిస్తున్నారన్నారు. వారి ప్రయత్నాలకు గవర్నర్‌కు చెప్పి అడ్డుకట్ట వేయించాం. తప్పు చేసిన అధికారులను వదిలిపెట్టేది లేదు. వారి అరాచకాలు, అవినీతి బయట పడతాయన్న భయంతో.. ఈ - ఆఫీసు, ఫైబర్ నెట్, ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక ఫైళ్లను ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వానికి సంబంధించిన కీలక సమాచారం ఉన్నచోట పోలీసులతో భద్రత కల్పించాలని గవర్నర్ ఆదేశించారని అశోక్‌బాబు చెప్పారు.

### *డబ్బు తీసుకుని బదిలీలు*


ఈ ఏడాది ఫిబ్రవరిలో 1800 మంది టీచర్లకు బదిలీ ఉత్తర్వులు ఇచ్చారు. మే నెలలో రిలీవ్ అవ్వాలని ఆ ఉత్తర్వుల్లో చెప్పారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా అది కుదరలేదు. గురువారంతో ఎలక్షన్ కోడ్ ముగుస్తుంది. ఆ నేపథ్యంలో పాఠశాల విద్య కమిషనర్‌కు విద్యాశాఖ కార్యదర్శి ఫోన్ చేసి 6తో కౌన్సిలింగ్ అయిపోతుందని, బదిలీ ఉత్తర్వులు అందుకున్న టీచర్లను 7న రిలీవ్ చేయాలని ఆదేశించారు. టీచర్లలో కొందరు ఐదు లక్షల రూపాయల వరకు డబ్బులు ఇచ్చి, కౌన్సిలింగ్ లేకుండా వారికి కావాల్సిన ఊరికి ప్రభుత్వం నుండి నేరుగా బదిలీ ఉత్తర్వులు తెచ్చుకున్నారు. అదే విధంగా 300 మంది స్టాఫ్‌నర్సులకు పోస్టింగ్‌లు సిద్ధమైనట్లు తెలిసింది. ఇందులో కూడా అవినీతి జరిగినట్లు తెలిసింది. టీచర్ల బదిలీ, నర్సుల పోస్టులను అడ్డుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు మా దృష్టికి తీసుకురావటంతో మా నాయకుడు చంద్రబాబుకు తెలియజేశాం. ఆయన అధికారులతో మాట్లాడటంతో వెంటనే ఈ బదిలీలను ఆపేసినట్లు ఉత్తర్వులు వచ్చాయి. ఈ విధంగా వైసీపీ అవినీతికి, అరాచకానికి మొదటి అడ్డుకట్ట పడిందని అశోక్‌బాబు అన్నారు.

### *అవినీతి అధికారులను వదిలేది లేదు*

ఏపీ బేవరేజ్ కార్పొరేషన్ ఎండీ, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ ఈఓ ఇలాంటి కొంత మంది డిప్యూటేషన్ పై వచ్చిన అవినీతి అధికారులు ఇక్కడ ఉంటే చర్యలు తప్పవనే భయంతో డిప్యూటేషన్ రద్దు చేసి, ఇక్కడ నుండి రిలీవ్ చేయాలంటూ ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్నారు. వీటిపై గవర్నర్‌కు నివేదిక ఇస్తే.. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యేంద వరకు ఎవరినీ రిలీవ్ చేయటానికి వీల్లేదని ఆదేశాలు ఇచ్చారు. దీంతో చీఫ్ సెక్రటరీ ఆ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు. కాని ఆయనే సెలవు పెట్టుకుని వెళ్లిపోవాల్సిన పరిస్థితి వచ్చింది. గత ప్రభుత్వంలో అరాచకాలు, అవినీతి తారస్థాయిలో జరిగాయి. దానిపై విచారణకు మా పాలనా కాలం ఐదేండ్లు సరిపోయేలా లేదు. డిప్యూటేషన్‌పై వచ్చి ప్రభుత్వ పెద్దల అరాచకాలకు సహకరించిన, డబ్బులు తీసుకుని టీచర్ల ట్రాన్స్‌ఫర్లకు సహకరించిన, స్టాఫ్ నర్సింగ్ నియామకాల్లో అవినీతికి పాల్పడిన అధికారులను వదిలేదు లేదు. టీడీపీ పాలనలో 30 మంది టీచర్లను బదిలీ చేస్తే ఉపాధ్యాయ సంఘాల నేతలు గగ్గోలు పెట్టారు. ఇప్పుడు అక్రమంగా 1800 మంది టీచర్ల ట్రాన్ఫర్లు జరుగుతుంటే సంఘాలు మౌనం వహించటంలో ఆంతర్యం ఏమిటి? వ్యవస్థలను పాడుచేసిన అధికారులు కచ్చితంగా మ్యూల్యం చెల్లించుకుంటారు. కొంత మంది అధికారులు ఇప్పటికీ వైసీపీతో అంటకాగుతున్నారు. వీరెవరూ తప్పించుకోలేరు. మొదటిసారిగా అవినీతికి, అరాచకానికి అడ్డుకట్ట వేసేందుకు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నాం. టీడీపీ పాలన అవినీతి, అరాచకాలకు అడ్డుకట్ట వేసేలా సాగుతుంది. ఇప్పటికైనా అధికారులు మారాలి. లేదంటే మీ రాతకు మీరే బాధ్యులు అవుతారని అశోక్‌బాబు హెచ్చరించారు.



# తెలుగుదేశం ఘన విజయంలో లోకేష్ పాత్ర



- యువగళంతోనే మొదలైన ప్రజాతిరుగుబాటు
- అన్నీ తానై అరాచకశక్తులకు ఎదురొడ్డి...!
- యువగళం స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనపై యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజా తిరుగుబాటుగా మారి చివరకు వైసీపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించింది. 2023 జనవరి 27న కుప్పం శ్రీ వరదరాజ స్వామి పాదాలచెంత యువనేత లోకేష్ ప్రారంభించిన చారిత్రాత్మక పాదయాత్ర రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని ముద్రవేసింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి విశాఖ వరకు 226 రోజుల పాటు 97అసెంబ్లీ నియోజకవర్గాలు, 2300 గ్రామాల మీదుగా 3132 కి.మీ.ల మేర సాగిన యువగళం పాదయాత్ర జగన్ విధ్వంసక పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో సంపూర్ణ విజయం సాధించింది. పాదయాత్ర ప్రారంభంలో యువగళంపై అధికార పార్టీతోపాటు స్వపక్షంలోనూ పెద్దగా అంచనాలు లేవు. పాదయాత్రకు ప్రజల నుంచి రోజు రోజుకూ పెరుగుతూ వచ్చిన అనూహ్య స్పందనతో ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలైంది. జీఓ1తో నల్ల జీఓ తెచ్చి యువనేత గొంతునొక్కే ప్రయత్నం చేశారు. మాట్లాడే మైక్‌నుంచి నిలబడే స్టూలు వరకు అన్నీ లాగేసి అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. అయితే యువనేత లోకేష్ ఏమాత్రం వెన్ను చూపకుండా కోట్లాదిమంది ప్రజాగళాన్నే తమ గొంతుకగా రెట్టించిన ఉత్సాహంతో జగన్ సర్కారు అరాచకపర్వాన్ని ఎలుగెత్తిచాటారు. కుప్పంలో యువగళం పాదయాత్ర ప్రారంభం మొదలు తంబళ్ల పల్లి నియోజకవర్గం వరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రతి 20కిలోమీటర్లకు ఒకటి చొప్పున మొత్తంగా 25 పోలీసు కేసులు నమోదుచేశారు. రెండురోజులకు ఒక కేసు చొప్పున బనాయించి నియతృత్వంగా వ్యవహరించారు. ప్రచార రథం, సౌండ్ సిస్టమ్, మైక్, స్టూల్‌తో సహా అన్నింటినీ పోలీసులు సీజ్ చేసినా, యువనేత ఏ దశలోనూ వెనక్కి తగ్గకుండా తమ గళాన్ని మరింత బలంగా విన్పించారు.

## అన్నీ తానై అరాచకశక్తులకు ఎదురొడ్డి...!

పాదయాత్ర సమయంలో యువనేత లోకేష్ అసాధారణ పోరాటపటిమతో ప్రత్యర్థులకు ముచ్చెమటలు పోయించారు. సాధారణంగా సమస్య తలెత్తినపుడు నాయకుడి తరపున కార్యకర్తలు ఆందోళనలు చేయడం పరిపాటి. ఇటువంటి సందర్భాల్లో యువకెరటం లోకేష్ వ్యవహరించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలచింది. పాదయాత్రను అడ్డుకోవాలన్న కుతంత్రంతో జగన్‌రెడ్డి తొత్తులుగా మారిన కొందరు పోలీసులు, వైసీపీ మూకలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డాయి. ఆ సందర్భంగా కార్యకర్తలకంటే ముందుగా తానే రోడ్డుపై కూర్చుని తమదైన శైలిలో నిరసన చేపట్టి క్యాడర్‌లో మనోధైర్యాన్ని నింపారు. పాదయాత్ర 14వరోజు గంగాధర నెల్లూరు నియోజకవర్గం సంసిరెడ్డిపల్లిలో యువనేత లోకేష్ ప్రజలనుద్దేశించి ప్రసంగించడానికి సిద్ధమయ్యారు. ఆ సమయంలో అక్కడి డీఎస్పీ ప్రసాద్ నేతృత్వంలో వందమందికిపైగా పోలీసులు కార్యకర్తలను చుట్టుముట్టి యువగళం పాదయాత్రపై ఒక్కసారిగా దాడికి దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. లోకేష్ మాట్లాడేందుకు బాషా అనే కార్యకర్త మైక్ తీసుకొస్తుండగా, అతడిపై పోలీసులు గూండాలమాదిరిగా దాడిచేసి మైక్ లాక్కున్నారు. పాదయాత్రను అనుసరిస్తున్న వాలంటీర్లు, నాయకులపైనా పోలీసులు దౌర్జన్యానికి దిగి యుద్ధవాతావరణం సృష్టించారు. చివరకు లోకేష్ స్టూల్‌పై నిలబడి మాట్లాడేందుకు ప్రయత్నించగా, ఆ స్టూలును కూడా లాక్కునే ప్రయత్నం చేశారు. పోలీసులకు రాజ్యాంగాన్ని చూపుతూ ఏ నిబంధన ప్రకారం తనను అడ్డుకుంటున్నారో చెప్పాలని యువనేత నిలదీశారు. ఈ సందర్భంగా సంసిరెడ్డిపల్లి గ్రామస్థులు పోలీసులపై తిరగబడి, లోకేష్‌ను తమ గ్రామంలో మాట్లాడవద్దు అనడానికి మీకు ఏం హక్కు ఉందని ప్రశ్నించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కును హరించడానికి మీరెవరంటూ పోలీసులపై లోకేష్ బెబ్బులిలా విరుచుకుపడ్డారు. ఎటువంటి జంకూ గొంకూ లేకుండా లోకేష్ చూపిన ఈ పోరాట పటిమే ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చి చివరకు అరాచక ప్రభుత్వాన్ని అంతమొందించింది.

## యువగళం స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం

పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 107 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన 3 గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో తెలుగుదేశం విజయదుందుభి మోగించింది. భగభగమండే నిప్పుకణంలా లోకేష్ చేపట్టిన పాదయాత్ర పవర్ ఏమిటో అప్పుడుగానీ అధికారపక్షానికి అర్థం కాలేదు. పాదయాత్ర చిత్తూరు జిల్లానుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలోకి ప్రవేశించే సమయంలోనే రాష్ట్రంలోని మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో యువగళం ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా విద్యావంతులైన యువఓటర్లపై స్పష్టంగా కన్పించింది. అధికార యంత్రాంగాన్ని మొత్తం తమ గుప్పెట్లో పెట్టుకొని ఒక్కొక ఎమ్మెల్సీ స్థానానికి వందకోట్ల రూపాయలకు పైగా వైసీపీ అభ్యర్థులు ఖర్చుచేసినప్పటికీ చైతన్యవంతమైన యువత తెలుగుదేశం అభ్యర్థులవైపే మొగ్గుచూపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గతంలో ఏ నాయకుడు చేపట్టని విధంగా 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 45 రోజులపాటు 577 కిలోమీటర్ల దూరం కొనసాగిన యువగళం పాదయాత్రకు అడగడుగునా అన్నివర్గాల ప్రజలు నీరాజనాలు పలికారు.

యువనేత పాదయాత్ర 40వరోజున మదనపల్లిలో నిర్వహించిన బహిరంగసభలో యువనేత చేసిన ప్రసంగంతో పెద్దిరెడ్డి గ్యాంగ్‌లో ప్రకంపనలు చెలరేగాయి. ఆ సభలో పెద్దిరెడ్డి కుటుంబ అవినీతిని ఆధారాలతో సహా బట్టబయలు చేయడంతో వారికి కంటిమీద నిద్ర కరువైంది. పాదయాత్ర 41వరోజు తంబళ్లపల్లి నియోజకవర్గంలో కొనసాగుతున్న సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సాకుతో యువనేత లోకేష్ క్యాంప్ సైట్ ఖాళీ చేయాలని ఆర్డీఓపై వత్తిడి తెచ్చి నోటీసులు ఇప్పించారు. కనీసం కంటేవారిపల్లి క్యాంప్ సైట్‌లో ఉండేందుకు కూడా అనుమతించలేదు. దీంతో 3 రోజులపాటు ఆయన క్యాంప్‌ను వీడి హైదరాబాద్ వెళ్లిపోయారు. యువగళం గొంతునొక్కేందుకు చేసిన ప్రయత్నాలన్నీ బెడిసికొట్టాయి. ఎమ్మెల్సీ ఎన్నికల నుంచే అరాచక ప్రభుత్వంపై ప్రజాతిరుగుబాటు మొదలైంది.

# టీచర్ల బదిలీలు నిలిపివేత

- 1,800 మంది టీచర్లను బదిలీ చేయాలని గత ప్రభుత్వం ఉత్తర్వులు
- పైరవీలు, అవినీతి జరిగినట్లుగా ఆరోపణలు

అమరావతి(చైతన్యరథం): ఎన్నికల కోడ్‌కు ముందు టీచర్ల బదిలీల కోసం ఇచ్చిన ఉత్తర్వులను విద్యాశాఖ నిలిపివేసింది. ప్రస్తుతం ఎలాంటి బదిలీలు చేపట్టవద్దని డీఈవోలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యా కమిషనర్ సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు మొత్తం 1,800 మంది టీచర్లను బదిలీ చేయాలని గత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ముఖ్యమంత్రి పేషీలోని కొందరు అధికారుల ఒత్తిడితో పైరవీలు, సిఫార్సులు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. బదిలీల పేరిట పెద్ద మొత్తంలో అవినీతి జరిగినట్లు వెల్లడైన నేపథ్యంలో, ఆ ఉత్తర్వులను నిలిపివేస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు.

## సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీగా ముద్దాడ రవిచంద్ర

అమరావతి: ఏపీ సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీగా ముద్దాడ రవిచంద్ర నియమితులైనట్లు తెలిసింది. పేషీలోని మిగతా అధికారుల నియామకంపై కసరత్తు జరుగుతోంది. ఒకటి,రెండు రోజుల్లో మిగతా అధికారులను ఎంపిక చేసే అవకాశం ఉంది. ప్రమాణస్వీకారం చేసే సమయానికి పేషీని సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు ఆలోచిస్తున్నట్లు తెలిసింది.

# నా కోసం ట్రాఫిక్ ఆపొద్దు

- సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు
- భద్రతా సిబ్బందికి చంద్రబాబు ఆదేశం
- కాన్వాయ్ దగ్గరికి వచ్చినపుడు కొద్దిసేపు వాహనాలు నియంత్రిస్తే చాలు



అమరావతి(చైతన్యరథం): భద్రత పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని అధికారు లకు టీడీపీ అధినేత చంద్రబాబు సూచించారు. చంద్రబాబు గురువారం రాత్రి ఢిల్లీ వెళ్లేందుకు ఉండవల్లి నుంచి గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరగా, కాన్వాయ్ వెళ్తున్న క్రమంలో సాధారణ ప్రజల వాహనాలను పోలీసులు నిలిపి వేశారు.దీనిని గమనించిన చంద్రబాబు.. భద్రతా సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు.కరకట్టపైనా, కాన్వాయ్ వెళ్తున్న ప్రాంతంలో ఎక్కువ సమయం ట్రాఫిక్ ఆపొద్దని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. వీఐపీ సెక్యూరిటీ పేరుతో కాన్వాయ్ వెళ్లే దారిలో గంటల తరబడి వాహనాలు నిలిపేసే విధానాలకు స్వస్తి పలకాలన్నారు. తక్షణమే సంబంధిత అధికారులకు ఈ మేరకు సమాచా రం ఇవ్వాలని తన ముఖ్య భద్రతాధికారి (సీఎస్ఓ)ని చంద్రబాబు ఆదేశించారు. చంద్రబాబు కాన్వాయ్ ఉండవల్లి నివాసం నుండి ఎయిర్ పోర్టుకు వెళ్లేలోపులోనే గుంటూరు ఎస్పీ, విజయవాడ సీపీలకు చంద్రబాబు భద్రతా సిబ్బం ది సమాచారం ఇచ్చారు. కాన్వాయ్ సమీప ప్రాం తానికి వచ్చినప్పుడు అతి తక్కువ సమయం మాత్రమే పౌరుల వాహనాలు నియంత్రించి, వాహనదారులు ఇబ్బంది పడకుండా చూడాలన్న చంద్రబాబు సూచనను ఉన్నతాధికారులకు సీఎస్ ఓ తెలియజేశారు. భవిష్యత్తులో కూడా సామాన్య ప్రజలకు, వాహన దారులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని చంద్రబాబు సూచించారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# మహా ప్రక్షాళన!

[illegible]

# అయినా.. జగను మారలేదు!

**కిందపడినా -మీదపడినా మారలేదు వైసీపీ. ఐదేళ్లుగా రాష్ట్రాన్ని విధ్వంసానికి గురిచేసిన పాపాన్ని అనుభవిస్తున్నాడే. నవ సమాజ నిర్మాణానికి నడుంగట్టిన చంద్రబాబు అప్రతిహత విజయంపై విషం చిమ్ముతోంది. అధికారంలో ఉన్నప్పుడు [illegible] దాడులు [illegible] తెగబడిన వైసీపీ మూకలు.. దళితులను ఉచకోత కోసి.. [illegible] వైసీపీ చరిత్ర చెరిపితే చెరిగిపోయేది కాదు. ఐదేళ్ల అక్రమచరిత్రను ఒక్క ఓటమితో కడిగేసుకున్నట్లు.. అప్రతిహత విజేత చంద్రబాబుపై బురద జల్లినంత మాత్రాన [illegible] వైసీపీ [illegible].**

[illegible]

-విజయ ప్రసాద్

**మాటకు భారీ విజయం ముందు ఇంకా తేరుకోలేకపోతున్న పెత్తందార్లు -వైసీపీ ఓటమికి కూటమి [illegible] చేసిందన్న దౌర్భాగ్యపు ప్రచారాన్ని సాగించారు. ఇప్పుడు టీడీపీ, జనసేన శ్రేణుల అరాచకాలతో రాష్ట్రం అట్టుడికే పరిస్థితి తలెత్తుతోందని గవర్నర్ వద్ద మొసలి కన్నీరు కార్చడం వైసీపీకే చెల్లు. పైగా, చంద్రబాబుగారి, యువనేత లోకేష్‌గారి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌గారి దాడులను ఖండించడం పోవడం దారుణమంటూ విష ప్రచారానికి దిగడం.. విజయదుందుభి మోగించిన నేతలపై అక్కసు కక్కడమే.**

## మాటకు మాట



**వైఎస్సార్సీపీ శ్రేణులపై టీడీపీ దాడులు చేయడం దారుణం: మంత్రి పేర్ని నాని**



[illegible]

151 నుంచి 11కి [illegible] 23 నుంచి 135కి [illegible]

[illegible]

చైతన్యరథం

# జగన్ భక్త అధికారులకు..

# చంద్రబాబు నివాసంలోకి నో ఎంట్రీ!

- సీఐడీ చీఫ్ సంజయ్, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్‌ను గేటు వద్దే ఆపేసిన సిబ్బంది
- గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికీ అదే పరాభవం
- అనుమతి లేనందున వెనుదిరిగిన వైనం
- ఫోన్‌లో అపాయింట్‌మెంట్ కోరిన కొల్లి రఘురామిరెడ్డికి చుక్కెదురు

అమరావతి(చైతన్యరథం): ఐదేళ్లుగా జగన్ సేవలో తరించి, ఐపీసీకి బదులు వైసీపీ చట్టాన్ని అమలు చేసిన అధికారులు ఇప్పుడు తమను తాము కాపాడుకునేందుకు నానా తిప్పలు పడుతున్నారు. చంద్రబాబును శరణు వేడేందుకు వారు చేస్తున్న ప్రయత్నాలు ఫలించటం లేదు. అలాంటి అధికారులను కలిసేందుకు టీడీపీ అధినేత విముఖత చూపిస్తున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు పూర్తిగా ఆయన సేవలో మునిగి ప్రతిపక్ష నేతల్ని వేధింపులకు గురి చేయడమే తమ కర్తవ్యంగా మార్చుకున్న వారికి ఇప్పుడు చుక్కలు కనిపిస్తున్నాయి. పారిపోవడానికి కూడా అవకాశం లేకుండా అన్ని వైపుల నుంచి బిగిస్తున్నారు. మన్నించాలని కోరేందుకో.. మరో కారణమో కానీ చంద్రబాబును కలుస్తామంటూ ఇలాంటి అధికారులు ముందస్తు అనుమతి లేకుండా తాడేపల్లికి వస్తున్నారు. ఇలాంటి వారిని పోలీస్ కానిస్టేబుళ్లు గేటువద్ద నుంచే వెనక్కి పంపేస్తున్నారు.



సీఐడీ చీఫ్ సంజయ్, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి గురువారం చంద్రబాబును కలిసేందుకు ఉండవల్లి నివాసానికి రాగా.. గేటు వద్దనుంచే తిప్పి పంపించారు.

చంద్రబాబుపై పలు అక్రమ కేసులు నమోదు చేయించిన సీఐడీ చీఫ్ సంజయ్ సెలవు పెట్టి అమెరికా వెళ్లాలని ప్లాన్ చేసుకున్నారు. కానీ సెలవుకు అనుమతి దొరకలేదు. ఇప్పుడు ఆయన హడావుడిగా చంద్రబాబు ఇంటికి వెళ్లే ప్రయత్నం చేశారు. కరకట్ట గేటు వద్ద ఆపిన సెక్యూరిటీ సిబ్బందికి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చినట్లు చెప్పగా.. ఉన్నతాధికారులకు వారు సమాచారం అందించారు. అయితే కలిసేందుకు అనుమతి లేదని జవాబు రావడంతో సెక్యూరిటీ సిబ్బంది వెనక్కి పంపారు. అయితే చాలా సేపు అక్కడి నుంచి కదిలేందుకు సంజయ్ నిరాకరించడంతో పోలీసులు కారును బలవంతంగా పక్కకు తీయించారు.

ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులుకూ ఇదే అనుభవం ఎదురైంది. ఆయన కూడా ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్దకు చేరుకున్నారు. చంద్రబాబు నివాసానికి వెళ్లే మార్గంలో ప్రధాన గేటు వద్దే కానిస్టేబుళ్లు పీఎస్ఆర్ కారును ఆపారు. చంద్రబాబును కలిసేందుకు అనుమతి లేదని చెప్పారు. దీంతో చేసేదేంలేక పీఎస్ఆర్ వెనక్కి వెళ్లిపోయారు.

సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ కొల్లి రఘురామిరెడ్డి ఫోన్‌లో చంద్రబాబు అపాయింట్ మెంట్ కోరారు. అధికారులు ఆయన విజ్ఞప్తిని తిరస్కరించారు. దీంతో కాబోయే సీఎంను కలుసుకోవడానికి కొల్లి రఘురామిరెడ్డి చేసిన ప్రయత్నం విఫలమైంది.

కాగా, ఈ ముగ్గురు సీనియర్ అధికారులపై అసెంబ్లీ ఎన్నికల సమయంలో తీవ్ర ఆరోపణలు రావడం గమనార్హం. వైసీపీకి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలతో వీరిపై ఎన్నికల సంఘం వేటు వేసింది. ప్రాధాన్య పోస్టుల నుంచి తప్పించి, ఇతర శాఖలకు పంపించింది. అయినప్పటికీ అనధికారికంగా వైసీపీ కోసం పనిచేశారనే ఆరోపణలు వచ్చాయి. ఇక నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసే సమయంలో కొల్లి రఘురామిరెడ్డి కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఎన్నికల సమయంలో వైకాపాకు విధేయుడిగా ఉన్నారంటూ ఈసీ ఆయనపై కొరడా ఝుళిపించింది. డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించింది.

అదే విధంగా గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డిని కలిసేందుకు కూడా చంద్రబాబు అంగీకరించలేదు. వైకాపా ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించారనే విమర్శలు ఆయనపై ఉన్నాయి. చంద్రబాబును కలిసేందుకు వెళ్లగా అనుమతి లేదని గేటు వద్దే పోలీసులు ఆయన కారును ఆపారు. దీంతో వేణుగోపాల్‌రెడ్డి వెనుదిరిగారు.

వైసీపీ సర్వీస్‌లో నిండా మునిగిపోయిన అధికారుల మొహాలు చూసేందుకు కూడా చంద్రబాబు ఇష్టపడటం లేదు. మామూలుగా అధికారుల విషయంలో చంద్రబాబు ఇంత కఠినంగా ఉండరు. కానీ ఈ సారి మాత్రం వారి ఓవరాక్షన్‌కు తగ్గ ట్రీట్‌మెంట్ ఇవ్వాలనుకుంటున్నారు. ఇప్పటికే లోకేష్ రెడ్‌బుక్ పేరుతో ఇలాంటి వారి జాబితా తయారుచేసుకున్నారు.

## చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి ఫోన్

*ఘనవిజయం సాధించినందుకు అభినందనలు*

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోన్ చేశారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో చంద్రబాబుకు ఫోన్ చేసి రేవంత్ అభినందనలు తెలిపారు. అదే సమయంలో రెండురాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించారు. విభజన హామీలు, ఆస్తుల పంపకాలపై పూర్తిగా చర్చించుకొని... సామరస్యంగా పరిష్కరించుకుందామని సూచించారు.

## మాతృశాఖకు మంత్రుల పేషీల్లోని సిబ్బంది

*జీఏడీ ముఖ్యకార్యదర్శి ఆదేశాలు*

అమరావతి: ఏపీలో ప్రభుత్వం మారడంతో జీఏడీ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ కీలక ఉత్తర్వులు జారీచేశారు. మంత్రుల పేషీల్లోని సిబ్బందిని మాతృశాఖలకు పంపించారు. ఈ నెల 11వ తేదీలోగా ఆయా మంత్రుల పీఏ, పీఎస్, ఏపీఎస్‌లను వారి మాతృశాఖల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీచేశారు. మంత్రుల పేషీల్లోని ఫైళ్లు, రికార్డులను, డాక్యుమెంట్లను సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు అందజేయాలని ఆదేశించారు. ఫర్నీచర్, కంప్యూటర్లు, స్టేషనరీల జాబితాను లెక్క ప్రకారం అప్పజెప్పి నో డ్యూస్ సర్టిఫికెట్లు తీసుకోవాలని చెప్పారు. మంత్రుల అధికారిక నివాసాల్లో ఉన్న ఫర్నీచర్‌ను కూడా జాబితా ప్రకారం అప్పగించాలని ఉత్తర్వులు జారీచేశారు. మంత్రుల నివాసాల్లో ఉన్న ఫైళ్లను కూడా సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు అందజేయాలని జీఏడీ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఆదేశించారు.

# చేసిన నిర్వాకం చాలు.. ఇక దయచేయండి

### సెలవుపై వెళ్లాలంటూ సీఎస్‌కు ప్రభుత్వ ఆదేశం ♦ 40 మంది సలహాదారుల తొలగింపు

అమరావతి(చైతన్యరథం): మరికొద్ది రోజుల్లో చంద్రబాబు నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్న నేపథ్యంలో గురువారం కీలక పరిణామం చోటుచేసుకుంది. సెలవుపై వెళ్లాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జవహర్‌రెడ్డిని సాధారణ పరిపాలన శాఖ ఆదేశించింది. దీంతో ఆయన సెలవు పెట్టి వెళ్లిపోయారు. ఈ నెలాఖరులో జవహర్‌రెడ్డి ఉద్యోగ విరమణ చేయనున్నారు. దీంతో ఆయన రిటైర్మెంట్ వరకు సెలవులోనే ఉండనున్నారు.

చట్టాలను ఏ మాత్రం పట్టించుకోకుండా సీఎస్ జవహర్ రెడ్డి.. జగన్ రెడ్డి ప్రభుత్వానికి అనుకూలంగా అడ్డగోలుగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. జగన్‌కు వీర విధేయుడు కాబట్టే సీనియర్లను సైతం పక్కనబెట్టి మరీ జవహర్‌రెడ్డికి సీఎస్ పదవి కట్టబెట్టారు. 2022 డిసెంబర్‌లో సీఎస్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండీ జగన్‌రెడ్డి తో అంటకాగుతూ, ఆయన తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు అధికార ముద్ర వేయటమే ధ్యేయంగా జవహర్‌రెడ్డి పనిచేశారు.

చివరికి ఎన్నికల సమయంలో వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ చేయించొద్దని ఎన్నికల సంఘం ఆదేశించటంతో జవహర్‌రెడ్డి.. జగన్‌కు రాజకీయంగా మేలు జరిగేలా వికృత క్రీడకు తెరతీశారు. ఏప్రిల్ నెలలో సచివాలయాల వద్ద పింఛన్లు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. వృద్ధులకు ఇళ్లవద్దనే పింఛన్లు ఇవ్వాలంటూ టీడీపీ ఎన్ని సార్లు డిమాండ్ చేసినా పట్టించుకోలేదు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇళ్లవద్దనే పింఛన్లు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ మండుటెండల్లో అవ్వాతాతలను సచివాలయాల చుట్టూ తిప్పించటంతో ఎండదెబ్బకు పలువురు మృతి చెందారు. వృద్ధుల మరణాలకు టీడీపీనే కారణమంటూ అధికార వైసీపీ నేతలు దుష్ప్రచారం చేసేందుకు అవకాశం కల్పించారు.

ఇంత చేసినా రెండు, మూడు రోజుల్లో పింఛన్ల పంపిణీ పూర్తి కావటంతో తరువాత మే నెలలో పరో పన్నాగం పన్నారు. ఈ సారి వృద్ధుల బ్యాంకు ఖాతాల్లో



పింఛన్లు జమ చేసేలా నిర్ణయం తీసుకున్నారు. దీంతో కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్యాంకులకు వెళ్లలేక వృద్ధులు పడిన అవస్థలు వర్ణనాతీతం. వ్యయప్రయాసలకోర్చి బ్యాంకుల వద్దకు వెళ్లినా ఖాతాలు మనుగడలో లేకపోవటం, ఇతర కారణాలతో వృద్ధులు సకాలంలో పింఛన్లు అందుకోలేకపోయారు. చంద్రబాబు పార్టీ పింఛన్లు అడ్డుకోవటం వల్లే ఇన్ని ఇబ్బందులు పడుతున్నామనే కోపాన్ని వృద్ధుల్లో కలిగించి తద్వారా ఎన్నికల్లో జగన్‌రెడ్డికి ప్రయోజనం కలిగించటమే జవహర్‌రెడ్డి నిర్ణయాల పరమోద్దేశం.

ఈ విధంగా జగన్‌కు రాజకీయ లబ్ధి కలిగించేందుకు శాయశక్తులా ప్రయత్నించిన సీఎస్ జవహర్ రెడ్డి సరిగ్గా పోలింగ్‌కు ముందు మరో వివాదాస్పద నిర్ణయం తీసుకున్నారు. ఎప్పుడో జనవరిలో బటన్ నొక్కిన పథకాలకు పోలింగ్‌కు రెండు రోజులు ముందు లబ్ధిదారుల ఖాతాల్లో నగదు వేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఓటు వేసేందుకు రెండురోజుల ముందు ఖాతాల్లో నగదువేసి లబ్ధిదారులను ప్రభావితం చేయటమే జవహర్‌రెడ్డి ఏకైక లక్ష్యం. ఈ విషయంలో ఈసీ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా సీఎస్ వ్యవహరించినా ఆయనప్రయత్నాలు ఫలించలేదు.

అలాగే విశాఖపట్నంలో జరిగిన భూ కుంభకోణంలో ఆయన కుమారుడు ప్రమేయం ఉన్నట్లు జనసేన పార్టీ నాయకుడు మూర్తి యాదవ్ ఘాటైన విమర్శలు చేశారు. విశాఖ వేదికగా జరిగిన భూ కుంభకోణంపై సీఎస్ జవహర్ రెడ్డికి మూర్తి యాదవ్ పలు ప్రశ్నలు సంధించారు. వీటికి సమాధానం చెప్పాలంటూ సీఎస్ జవహర్‌రెడ్డికి సవాల్ విసిరారు.

ఇంకోవైపు ఫలితాల అనంతరం బుధవారం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడితో భేటీ అనంతరం సీఎస్ జవహర్ రెడ్డిని సెలవుపై వెళ్లాలంటూ టీడీపీ నేతలు కోరినట్లు తెలుస్తుంది. అయితే తనకు సమయం కావాలని వారితో జవహర్‌రెడ్డి పేర్కొన్నారని సమాచారం. ఆ క్రమంలో గురువారం మధ్యాహ్నం జవహర్ రెడ్డిని సెలవుపై వెళ్లాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉండగా, ఎన్నికల ఫలితాల తర్వాత పలువురు సలహాదారులు రాజీనామాలు చేశారు. అయితే ఇప్పటి వరకు రాజీనామా చేయని ప్రభుత్వ సలహాదారులను తొలగిస్తూ ఆదేశాలు జారీఅయ్యాయి. మొత్తం 40 మంది సలహాదారులను తొలగిస్తూ జీఏడీ ఉత్తర్వులు ఇచ్చింది. ఈనెల 4నుంచే ఉత్తర్వులు అమల్లోకి వచ్చినట్టు తెలిపింది.

ఇప్పటికే ఏపీ అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, రాష్ట్రపబ్లిక్ ప్రాసిక్యూటర్ యర్రంరెడ్డి నాగిరెడ్డి, అదనపు పీపీ దుష్యంత్‌రెడ్డిలు రాజీనామాలు సమర్పించారు.

### విజయ్‌కుమార్ రెడ్డి దరఖాస్తు తిరస్కరణ

ఏపీ నుంచి రిలీవ్ చేయాలని సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్‌కుమార్‌రెడ్డి పెట్టుకున్న దరఖాస్తును ప్రభుత్వం తిరస్కరించింది. బటన్ నొక్కుడు పేరుతో జగన్ పత్రికకు, నీలిమీడియాకు భారీగా ప్రకటనల రూపంలో దోచిపెట్టినట్లు విజయ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు వచ్చాయి.

గతంలో తమకు పొడిగింపు ఇవ్వాలని కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని తేలడంతో తనను రిలీవ్ చేయాలంటూ దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ప్రస్తుతం రిలీవ్ చేసేది లేదని విజయ్‌కుమార్‌రెడ్డికి ప్రభుత్వం తేల్చి చెప్పింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకూ కొనసాగాలని విజయ్‌కుమార్‌రెడ్డికి ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.







# చంద్రబాబు నివాసంలో సందడి





ఉండవల్లిలోని టీడీపీ అధినేత చంద్రబాబు నివాసం సందర్శకులతో కిటకిటలాడుతోంది. ఫలితాలు వెలువడిన అనంతరం రెండో రోజు కూడా నేతలు, కార్యకర్తల రాకతో చంద్రబాబు నాయుడు నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఎన్నికల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలుపొందిన పలువురు నాయకులు, సీనియర్ నేతలు గురువారం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన వారిని చంద్రబాబు అభినందించారు.

























# లోకేష్‌ను కలిసిన ప్రముఖులు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఉండవల్లిలోని నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఘనవిజయం సాధించినందుకు ఇద్దరూ పరస్పరం అభినందించుకున్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా విజయం సాధించిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు లోకేష్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భారీ మెజారిటీలతో చరిత్రను తిరగరాసిన విజేతలను, కష్టపడి పార్టీని గెలిపించిన నాయకులను, కార్యకర్తలను ఈ సందర్భంగా లోకేష్ అభినందించారు.



















చైతన్యరథం



# లోకేష్‌ను కలిసిన ప్రముఖులు

























మంగళగిరిలో వేంచేసివున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది వారికి పెద్దఎత్తున స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి లోకేశ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు. ఎన్నికల ప్రచార సమయంలోనూ లోకేష్ దంపతులు స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు చేయడం తెలిసిందే. మంగళగిరి నియోజకవర్గ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ అద్వితీయ మెజారిటీతో విజయం సాధించడం తెలిసిందే. మంగళగిరి సెగ్మెంట్‌లో 35ఏళ్ల తరువాత మళ్లీ తెలుగుదేశం జెండాను ఎగరేసిన తిరుగులేని యువనాయకుడిగా లోకేష్ పార్టీ పెద్దల మన్ననలు అందుకున్నారు.









## పోలీసుల గుప్పెట్లో 'ఫైబర్ నెట్'

**- కార్యాలయం వద్ద నిరంతర నిఘా, గట్టి బందోబస్తు**

విజయవాడ: విజయవాడలోని ఏపీ ఫైబర్ నెట్ ప్రధాన కార్యాలయం వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. కీలక దస్త్రాలను కొందరు ధ్వంసం చేస్తారని నిఘా వర్గాల సమాచారం రావడంతో భద్రతను పెంచారు. ముఖ్యమైన దస్త్రాలు, డేటా ఎవరూ బయటకు తీసుకెళ్లకుండా కాపలా కాస్తున్నారు. 24గంటల పాటు నిఘా పెట్టారు. కార్యాలయంలోకి వచ్చి, వెళ్లే సిబ్బందిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీచేసి పంపిస్తున్నారు.

కార్యాలయంలోకి బయటి వారు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ఫైబర్ నెట్ ప్రధాన కార్యాలయాన్ని సౌత్ జోన్ ఏసీపీ రతన్ రాజు, సైబర్ క్రైమ్ ఏసీపీ తేజేశ్వరరావు సందర్శించారు. ఏపీ ఎస్ఎఫ్ఎల్ ఎండీ ఎం.మధుసూధన రెడ్డి, ఫైనాన్స్, పరిపాలనశాఖలోని ఉన్నతాధికారులతో వారు సమావేశమయ్యారు. ఎట్టి పరిస్థితుల్లో ఫైళ్లు బయటకు వెళ్లేందుకు వీల్లేదని ఆదేశాలు జారీ చేశారు. ఈ-ఫైల్స్,డేటాను తొలగించొద్దని చెప్పారు. దస్త్రాలను జాగ్రత్తగా భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# బిల్లుల చెల్లింపులో అక్రమాలకు పాల్పడ్డారు

## జవహర్‌రెడ్డిపై చర్యలకు బిల్డింగ్ కాంట్రాక్టర్ల డిమాండ్

అమరావతి: రాష్ట్రంలో చిన్నతరగతి కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపు విషయంలో తీవ్ర అక్రమాలకు పాల్పడిన జగన్‌రెడ్డి ప్రభుత్వ ఉన్నతాధికారులపై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని 'సబ్కా'(స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్) డిమాండ్ చేసింది. ఈ సంస్థ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కె.శివకుమార్, వైస్ ప్రెసిడెంట్ సూర్యప్రకాశ్ నాయకత్వంలో ప్రతినిధుల బృందం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్‌ను కలిసి జగన్‌రెడ్డి ప్రభుత్వం తమసంస్థ సభ్యులైన దాదాపు 3వేల మంది కాంట్రాక్టర్లను వేధించిన వైనాన్ని వివరించి...కొత్తగా ఏర్పడనున్న చంద్రబాబు ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

తాము చేసిన పనులకు బిల్లుల చెల్లింపులో నియమాలను ఉల్లంఘించి ఆర్థిక ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్, కార్యదర్శి కెవివి సత్యనారాయణ తీవ్ర అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నియమాల ప్రకారం ముందు వచ్చిన బిల్లులకు చెల్లింపులు చేయకుండా అస్మదీయులకు, లంచాలు ఇచ్చిన వారికి వారి ఇష్టానుసారం చెల్లింపులు చేశారని వివరించారు. ఈ అక్రమాలన్నీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డికి స్పష్టంగా తెలిసినా వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించి కాంట్రాక్టర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారుతున్న తరుణంలో ఈ ముగ్గురు సెలవు పెట్టి వారిపై తీసుకోనున్న చర్యలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని...అలా జరగకుండా చూసి వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దాదాపు రూ.8 వేల కోట్ల చెల్లింపులు ఆగిపోయాయని...దీంతో చిన్న కాంట్రాక్టర్లమైన తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఒక్కొ కాంట్రాక్టర్‌కు ఒకటి నుండి మూడు కోట్ల రూపాయలు బకాయిలున్నాయని తెలిపారు. త్వరలో ఏర్పడనున్న చంద్రబాబు ప్రభుత్వం టెండర్ షరతులను సవరించి నిర్దిష్ట కాలంలో తాము చేసిన పనులకు చెల్లింపులు జరిగేలా చూడాలని, ఎమ్మెల్యేల జోక్యాన్ని నివారించడానికి తగుచర్యలు చేపట్టాలనివారు కోరారు.

చిన్న చిన్న ప్యాకేజీలను కలిపివేసి పెద్ద కాంట్రాక్టర్లకు పనులు దక్కేలా చేస్తున్నారని... అలా జరగకుండా చూసి చిన్న కాంట్రాక్టర్లకు తగు మేరకు పనులు లభ్యమయ్యేలా చూడాలని వారు కోరారు.

### ఏసీబీ, విజిలెన్స్ డీజీలకు ఫిర్యాదు

సీఎస్ జవహర్‌రెడ్డి,ఆర్థికశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రావత్, ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణపై బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా.. ఏసీబీ, విజిలెన్స్ డీజీలకు ఫిర్యాదు చేసింది. బిల్లులు చెల్లింపులో అవకతవకలకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. బిల్లుల చెల్లింపులో ఫిఫో పద్ధతిని పాటించకుండా తమకు ఇష్టం వచ్చిన వారికి చెల్లించారని అసోసియేషన్ ఆరోపించింది. 2019 నుంచి 2024వరకు చెల్లింపులపై దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఆర్అండ్‌బీ కేంద్రం నుంచి వచ్చిన ఇతర గ్రాంట్లలో కూడా ఇలాంటి అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని అసోసియేషన్ కోరింది.

## ఓడినా వంకర బుద్దులు పోని జగన్!

**- టీడీపీ నేత సుధాకర్‌రెడ్డి ఎద్దేవా**

తిరుపతి: ప్రజలు ఛీ కొట్టినా జగన్ మోహన్‌రెడ్డికి బుద్ధి రాలేదని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. వైసీపీ కార్యకర్తలపై టీడీపీ దాడులు చేయిస్తోందని ఆయన తప్పుడు ఆరోపణలు చేయడమే ఇందుకు తార్కాణం అని ఒక ప్రకటనలో విమర్శించారు. ఘోరంగా ఓడిపోయినా జగన్‌లో పరివర్తన రాలేదని అన్నారు. కుక్క తోక వంకర పోదు అన్న సామెత జగన్ విషయంలో నిజం అన్నారు. చంద్రబాబు ప్రజాస్వామ్యం, చట్టం, ధర్మానికి విలువ ఇచ్చే వ్యక్తని చెప్పారు. అలాగే ఆయనలో క్షమాగుణం ఎక్కువని చెప్పారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు కక్ష సాధించాలని భావిస్తే వైసీపీ వారు వీధుల్లో తిరగలేరని చెప్పారు. ప్రజల దృష్టి మరల్చడానికి జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. అయితే ఐదేళ్లుగా



అక్రమంగా టీడీపీ నేతలు, కార్యకర్తలను వేధించిన వారిని మాత్రం వదిలి పెట్టేది లేదన్నారు. అందరిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి అబద్ధాలు చెప్పి ప్రజలను ఐదేళ్లు మోసం చేయడం వల్లనే ఓటమి చవి చూడవలసి వచ్చిందన్న విషయం జగన్ గుర్తించక పోవడం దురదృష్టకరం అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ తుడిచిపెట్టుకుని పోయినట్లే ఏపీలో వైసీపీ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు. అహంకారం, నియంతృత్వ పోకడలు, అవినీతి, అక్రమాలు చేయడం వల్లనే ప్రజలు జగన్‌ కు ప్రతి పక్ష హోదా కూడా దక్కలేదన్నారు. సజ్జల రామకృష్ణా రెడ్డి లాంటి మూర్ఖులను సలహాదారులుగా పెట్టుకోవడం జగన్ చేసిన ప్రధాన తప్పిదం అన్నారు. అలాగే కొడాలి నాని, ఆర్‌కె రోజా, అంబటి రాంబాబు లాంటి బూతు నేతలను ప్రోత్సహించి ప్రజల ఆగ్రహానికి గురయ్యారని చెప్పారు. అభివృద్ధిని విస్మరించి బటన్ నొక్కడాన్ని ప్రజలు సహించ లేదని తెలిపారు. ఎన్నికల సమయంలో తప్పుడు సర్వేలు, జ్యోతిష్యాలతో మైండ్ గేమ్ ఆడినా ప్రజలు మోసపోలేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా జగన్ ఓటమికి కారణాలు తెలుసుకుని పరివర్తన చెందితే మంచిదని సుధాకర్ రెడ్డి హితవు చెప్పారు.

## చిరంజీవి ఇంటికి పవన్



హైదరాబాద్: జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన అన్నయ్య మెగాస్టార్ చిరంజీవిని కలిశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఘన విజయం తర్వాత ఢిల్లీలో ఎన్డీఏ కూటమి సమావేశానికి హాజరై, హైదరాబాద్ వచ్చిన జనసేనాని గురువారం మధ్యాహ్నం చిరంజీవి ఇంటికి వెళ్లారు. ఈ విజయోత్సవంలో పాల్గొనేందుకు చిరంజీవి కుటుంబ సభ్యులు అందరూ ఆయన నివాసానికి చేరుకున్నారు. పవన్ కల్యాణ్‌కు పూల వర్షంతో కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. రామ్‌చరణ్, వరుణ్ తేజ్, వదిన సురేఖ, తదితరులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పవన్ కల్యాణ్ దంపతులకు తల్లి, వదిన హారతితో స్వాగతం పలికారు. జనసేనాని ఇంట్లోకి వెళ్లీ వెళ్లగానే తన అన్నయ్య చిరంజీవికి పాదాభివందనం చేశారు. తమ్ముడిని అప్యాయంగా పైకి లేపిన చిరంజీవి ఆలింగనం చేసుకున్నారు. ఈ సమయంలో నాగబాబు భావోద్వేగానికి గురయ్యారు. ఆ సమయంలో అక్కడున్న వారంతా ఒకింత భావోద్వేగంతో కూడిన ఆనందంతో నిండిపోయారు. 'డియర్ కల్యాణ్ బాబు' అంటూ కేక్‌ను కట్ చేశారు. పవన్ కల్యాణ్ ఆ తర్వాత తన తల్లి, వదిన పాదాలకు కూడా నమస్కరించారు.

## వివేకా హత్యకేసులో ఓ జంట

- ఢిల్లీ మద్యం స్కాంలో భారతి పాత్ర
- బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు

విజయవాడ: వివేకానందరెడ్డి హత్యకేసు వెనక ఓ జంట ఉందని, దర్యాప్తు మరింత లోతుగా జరిగితే ఆ విషయం బయటకు వస్తుందంటూ పరోక్షంగా జగన్‌రెడ్డి, భారతిపై బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హత్యకేసును సీబీఐ 90 శాతం ఛేదించిందన్న ఆయన మిగిలిన 10 శాతం పూర్తి చేయించి అసలు హంతకులను జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో కడప జిల్లా జమ్మలమడుగు నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆదినారాయణరెడ్డి గురువారం విజయవాడలో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో భారతీరెడ్డి రాజ్యాంగం నడిచిందన్నారు.



అప్పులు తెచ్చి బటన్ నొక్కి అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. ప్రజలకు 25 శాతం డబ్బులు పంచిన జగన్.. మిగతావి తన ఖాతాలో వేసుకున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ప్రారంభం కాగానే వివేకా హత్య కేసుతోపాటు కోడికత్తి కేసు విషయాన్ని కూడా ప్రస్తావిస్తానని ఆదినారాయణరెడ్డి తెలిపారు.

రాజధాని అమరావతి పనులు ఆపేసి, మూడు రాజధానుల డ్రామా ఆడారని.. ఎర్ర చందనం, ఇసుక, మైనింగ్ మాఫియాతో దోపిడీ చేశారని ఆది నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను దుర్వినియోగం చేశాడన్నారు. చేసిన తప్పులు దిద్దుకోకుండా.. సిగ్గు లేకుండా ప్రజలపై నిందలు వేస్తున్నాడన్నారు. 11మంది ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలు కూడా జగన్‌తో ఉండరన్నారు. వైసీపీని బీజేపీకి దాసోహం చేయడం ఖాయమన్నారు. జగన్ సతీమణి భారతికి ఢిల్లీ లిక్కర్ కేసులో పాత్ర ఉందన్నారు. ఈ కేసులపై విచారణ చేసి శిక్ష పడేలా చేస్తామన్నారు. జగన్, అవినాష్ రెడ్డిల బెయిల్ రద్దుచేసేలా కోర్టులో వాదిస్తామన్నారు. కూటమిసారథ్యంలో ఏపీని అన్ని విధాలా అభివృద్ధిచేసి చూపుతామ న్నారు. పవన్ కల్యాణ్ కూటమి కలయికలో కీలక పాత్ర పోషించారని.. ఆయనకు ఆది నారాయణరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## కూటమి అఖండ విజయంతో అట్లాంటాలో 'నారీ శక్తి' సంబరాలు

అట్లాంటా: దిక్కులు పిక్కటిల్లే విజయాన్ని అందించిన ఆంధ్రా ప్రజల తీర్పుతో, అమెరికాలోని అట్లాంటా నగరంలో తెలుగు మహిళలు, జనసేన వీర మహిళలు సంబరాలు చేసుకున్నారు. భారత దేశంలో ముఖ్యంగా ఏపీలో జరిగే పరిణామాలను సునిశితంగా పరిశీలిస్తూ ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ వంతు సహాయం చేయటానికి ముందుండే ప్రవాసాంధ్రులలో ముఖ్యులు అట్లాంటా తెలుగు ప్రజలు, ఈ ఎన్నికల్లో కూడా ముఖ్యభూమిక పోషించారు. దాని ఫలితంగా లభించిన విజయాన్ని ఆస్వాదించటానికి "నారీ శక్తి" కదిలింది. అట్లాంటాలో ఏ కార్యక్రమం జరిగినా ముందుండి ప్రోత్సహించే సంక్రాంతి రెస్టారెంట్ యాజమాన్యం ప్రతినిధులు కాట్రగడ్డ కవిత, నిమ్మగడ్డ శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. అప్పటికప్పుడు అనుకుని, తగిన సమయం లేకపోయినా సంబరాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనేలా ఏర్పాట్లు చేసిన కాకాని మాధవి, కాట్రగడ్డ కవిత, ఆలూరి ఉష, వీరిశెట్టి వేద, ఆలోకం సుజాత, తదితరులను కార్యక్రమానికి విచ్చేసిన వారందరు అభినందించారు.

కార్యక్రమ నిర్వహణ బాధ్యత తీసుకున్న ఆలోకం సుజాత.. తొలుత పెద్దల్ని ఆహ్వానించి దివంగత ఎన్టీఆర్ విగ్రహం ముందు విజయ దీపారాధన నిర్వహించారు. ఐదు సంవత్సరాలుగా బాధలు, అవమానాలు భరించి, నిర్వీర్యమైపోతున్న రాష్ట్రాన్ని నిశ్చేష్టులై చూసిన తరువాత వచ్చిన విజయం తాలూకా ఆనందం ప్రతి ఒక్కరి మోములో తొణికిసలాడింది. ఎట్టకేలకు భావితరాల అభ్యున్నతికి బాటలు వేస్తూ , ప్రజాహితమైన సంక్షేమాన్ని అందిస్తూ, ప్రతి ఒక్కరిని కలుపుకు పోయే నైపుణ్యం , పరిపాలనా దక్షత ఉన్న నాయకుడి చేతుల్లోకి రాష్ట్రం మళ్ళీ రావటంతో ఊపిరి పీల్చుకుంటూ ఆనందంతో పండుగ వాతావరణంలో వేడుకలు చేసుకున్నారు. అట్లాంటా వాసి అయిన వెనిగండ్ల రాము విజయం(గుడివాడ ఎమ్మెల్యే) గురించి, వారితో తమకున్న అనుబంధం గురించి ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. అంతేకాక పలువురు వారి వారి స్వానుభవాలని పంచుకున్నారు. తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వీడియో కాల్‌లోకి వచ్చి రాష్ట్ర రాజకీయాలలో ప్రవాసాంధ్రుల పాత్రను కొనియాడారు. రాష్ట్రాభివృద్ధికి వారి ముందున్న ప్రణాళిక గురించి కొద్ది సేపు వివరించారు.




## ముగిసిన 'కోడ్'

అమరావతి: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఎత్తివేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడంతో కోడ్ ఎత్తివేశారు. ఈరోజు గురువారం సాయంత్రం 6 గంటలతో ఎన్నికల కోడ్ ముగిసినట్లు ఈసీ తెలిపింది. మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే.

# ప్రపంచ దేశాల్లో ఎన్ఆర్ఐల విజయోత్సవ సంబరాలు

- ఏపీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం
- జై బాబు.. జై జై బాబు అని నినదిస్తూ హర్షం వ్యక్తం

అమరావతి (చైతన్యరథం): ఇటీవల జరిగిన ఎన్నికల్లో దిక్కులు పిక్కటిల్లే విజయాన్ని అందించిన ఆంధ్ర రాష్ట్ర ప్రజల తీర్పుతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఎన్ఆర్ఐ కార్యకర్తలు పలు దేశాల్లో సంబరాలు జరుపుకున్నారు. పార్టీ అధినేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేకంగా రూపొందించిన కేక్ లను కట్ చేసి ఒకరినొకరు అభినందించుకున్నారు. కూటమిని గెలిపించిన ఏపీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు గడిచిన 5 ఏళ్లగా నరకం చూశారని, రాక్షస పాలన నుంచి విముక్తి లభించిందని ఈ సందర్భంగా వారు అన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు దేశానికి తలమాణికమని, ఈ ఘన విజయం టీడీపీ కార్యకర్తల కఠోర శ్రమ ఫలం, వారి త్యాగాలకు, అధినాయకులు చంద్రబాబు నిరంతర కృషికి, అలుపెరగని పోరాటానికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబుకు ప్రజలంతా సహకరిం చాలని ఆకాక్షించారు. ప్రవాసులు ఆంధ్రరాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని, విదేశీ ఉద్యోగ కల్పనలో తమవంతు కృషిచేయాలని పిలుపునిచ్చారు. గడిచిన 5 ఏళ్లుగా పార్టీ గెలుపుకు తమవంతు కృషిచేసిన ప్రవాస నాయకులను, శ్రేణులను, తమ ఓటు హక్కును వినియోగించుటకు రాష్ట్రానికి వెళ్లిన ప్రతి ఒక్కరినీ పేరు పేరునా అభినందించారు.





యూఏఈలో అంబరాన్ని అంటేలా సంబరాలు చేపట్టిన ఎన్ఆర్ఐలు



జాంబియాలో సంబరాలు చేస్తున్న ఎన్ఆర్ఐలు



కువైట్‌లో కేక్ కట్ చేస్తూ సంబరాలు చేస్తున్న ఎన్ఆర్ఐలు




సింగపూర్‌లో సంబరాలు చేపట్టిన ఎన్ఆర్ఐ మహిళలు



ఆస్ట్రేలియాలోని అడిలాయిడ్‌లో...



అమెరికాలోని డెట్రాయిడ్ లో టీడీపీ శ్రేణుల సంబరాలు



జర్మనీలోని హాంబర్గ్‌లో టీడీపీ శ్రేణుల ఆనందోత్సవాలు




బహ్రెయిన్‌లో విజయోత్సవ సంబరాల్లో టీడీపీ మహిళలు





అంబరాన్నంటిన ప్రవాసాంధ్రుల విజయోత్సవ సంబరాలు



కువైట్‌లో టీడీపీ శ్రేణుల సంబరాలు

# చంద్రబాబు ప్రమాణస్వీకారం కోసం రాష్ట్రం ఎదురుచూస్తోంది

**- అధినేత చంద్రబాబుకు జీవీ ఆంజనేయులు దంపతుల శుభాకాంక్షలు**



వినుకొండ (చైతన్యరథం): నవ్యాంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా మరోసారి చంద్రబాబు ప్రమాణస్వీకారం కోసం యావత్ రాష్ట్రం వేయికళ్లతో ఎదురు చూస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. మార్పుకోసం కసిగా ఓట్లు వేసిన ప్రజలంతా విజనరీ చంద్రబాబు ఎప్పుడెప్పుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారా, జరిగిన అరాచకాలు, అన్యాయాల్ని ఎప్పుడు చక్కదిద్దుతారా అనే అంతా నిరీక్షిస్తున్నారన్నారు. ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో వినుకొండ నుంచి అత్యధిక మెజార్టీ సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని జీవీ ఆంజనేయులు గురువారం ఉండవల్లిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. సతీమణి లీలావతితో కలిసి చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వినుకొండ నుంచి మూడోసారి విజయం సాధించిన జీవీ ఆంజనేయులును ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు. అనంతరం మాట్లాడిన జీవీ ఆంజనేయులు... ప్రజలు ఈడ్చికొట్టినా అప్పటికైనా వైసీపీ నాయకులు, వారి అధ్యక్షుడు జగన్‌రెడ్డి నిజాయతీగా ఆత్మపరిశీలన చేసుకోకుండా తిరిగి ప్రజలపై నిందలు వేయాలని చూస్తుండడం వారి దివాళ కోరు తనానికి నిదర్శనమన్నారు. కనీసం ప్రతిపక్షపార్టీ హోదాకు కూడా నోచుకోకుండా మూడవ స్థానానికే పరిమితమైన నేపథ్యంలోనైనా వైసీపీ వాళ్ల కళ్లు నేలకు దిగితే మంచిదన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు పూర్తయిన తర్వాత పోలవరం, అమరావతి పునర్నిర్మాణం, పరిశ్రమలు, పెట్టుబడులకు ఆహ్వానంతో పాటు గడిచిన అయిదేళ్లుగా జరిగిన దుర్మార్గాలన్నింటినీ ఒక్కొక్కటి గా ఆధారాలతో సహా బయటపెట్టి చట్ట ప్రకారమే వైసీపీ దొంగలముఠా అందరికీ చర్యలు తీసుకుంటామనీ తెలిపారు. ఆ దిశగా జూన్-12న చంద్రబాబు ప్రమాణస్వీకారం కోసం ప్రజలందరిలో పాటు, తాము తెలుగు దేశం నాయకులు, శ్రేణులంతా ఎదురు చూస్తున్నామన్ని జీవీ అన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి వైపు నడిచేలా మా పరిపాలన

**- చదువుకున్న యువతకు ఉపాధి కలిగించే బాధ్యత తీసుకుంటాం**

**- తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని, వైసీపీ నాయకుల్ని వదిలిపెట్టం**

**- ఘోర పరాజయం చవిచూసిన జగన్‌రెడ్డి నాటకాలు ఆపడం లేదు**

**- మండిపడ్డ తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు**



తిరుపతి (చైతన్యరథం): అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయిన ఆంధ్రప్రదేశ్ ను ఇకపై సమగ్రాభివృద్ధి వైపు నడిచేలా మా పరిపాలన ఉండబోతుందని, యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనతో పాటు ప్రాంతాలవారీగా అభివృద్ధిని విస్తరింపజేస్తామని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు వ్యాఖ్యానించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని గడిచిన ఐదేళ్లుగా రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన వైసీపీ నాయకుల్ని, వారికి సహకించిన అధికారులను వదిలిపెట్టేది లేదని వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని రవినాయుడు హెచ్చరించారు. ఈ మేరకు గురువారం తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీపై తర్వలోనే సంతకం చేయబోతున్నారని, తర్వలోనే రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలను తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రవినాయుడు స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ఘోర ఓటమిపాలైన జగన్మోహన్‌రెడ్డి ఇంకా తన నటనా కౌసల్యంతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి అన్ని వర్గాలను అణగదొక్కి దోచుకొని దాచుకొని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని మండిపడ్డారు. ప్రజలు తనను మోసం చేశారన్నట్లు జగన్ మాట్లాడటం దారుణమని, తన చేతకానితనాన్ని ప్రజలపైకి నెట్టిన ఏకైక సీఎం జగనేనని మండిపడ్డారు. మీ పాలనా వైఫల్యం గుర్తించకుండా ప్రజలపై నిందలు వేస్తారా? మేనిఫెస్టోను 99 శాతం అమలు చేశామన్న అబద్ధాలను ప్రజలు నమ్మలేదు. పరిపాలన చేతకాక ధరల పెంపుతో ప్రజల నడ్డి విరిచారు. మోసం, విధ్వంసం, దాడులు, పన్నుల భారం భరించలేకే ఈ తీర్పు ఇచ్చారని రవినాయుడు స్పష్టం చేశారు. ప్రశ్నించిన వారిపై దాడులు, ఎదురుతిరిగి వారిపై అక్రమ కేసులు, అడ్డొచ్చిన మీడియాను అణగదొక్కడం చేస్తూ రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లుగా అరాచకం సృష్టించారు. తన ఓటమిని జీర్ణించుకోలేని జగన్... నన్ను మోసం చేశారంటూ మీడియా ముందు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను జగన్ రెడ్డి మోసం చేసినందుకే ఈ తీర్పు ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై హత్యలు, అత్యాచారాలు, అరాకాలు జరుగుతున్నా జగన్‌రెడ్డి నోరు మెదపనందుకే ఈ జగన్ పాలనను ప్రజలు ఓట్లతో అధ:పాతాళానికి తొక్కారు. రాజధాని పేరుతో మూడుముక్కలాటాడి రాజధానికి ఒక్కఇటుక రాయి కూడా వేయకుండా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసినందుకే జగన్‌రెడ్డిని ఘోరం ఓడించారు. ఏపీకి జీవనాడిగా మారే పోలవరాన్ని ముంచినందుకే వైసీపీని పాతిపెట్టారు. పాలకులు అనే వాళ్లు యజమానులు కాదు సేవలకు అనే వాస్తవాన్ని మరిచిపోయి జగన్‌రెడ్డి ఒక హిట్లర్, ముసోలిని, ముషారఫ్‌లను మించిన నిరంకుశ, నియంతృత్వ పాలనను సాగించాడని, అందుకే ప్రజాగ్రహంలో జగన్ రెడ్డి కొట్టుకుపోయాడని అన్నారు. మళ్లీ ప్రజల తీర్పును అపహాస్యం చేసేలా మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అంటూ రవినాయుడు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, అధికార ప్రతినిధి తోట వాసు, కరణం సందీప్, రంజిత్ నాయుడు శ్రీరామ్ బాబి, దిలీప్ రాయల్, రఫీ, లోకేష్ రాయల్, గోపి, జై చంద్ర, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరుకు కొత్తకళ

**- ప్రజా సమస్యలపై తన మార్క్‌ను చూపిస్తున్న ఎమ్మెల్యే కొలికపూడి**

తిరువూరు (చైతన్యరథం): గురువారం ఉదయం ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు తిరువూరు 1వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు దృష్టికి స్థానికులు తమ సమస్యలను తీసుకొచ్చారు. తమ ప్రాంతంలో కనీసం వీధిదీపాలు లేవని, వాటిని పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన కొలికపూడి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గత ఐదు సంవత్సరాల్లో చేయని పని ఐదు గంటల్లో చేసి చూపించారు. ప్రజా సమస్యలపై నిరంతరం 24 గంటలు అందుబాటులో ఉంటానని.. అర్ధరాత్రి సమయంలో కూడా నా తలుపు తట్టొచ్చు అని కొలికపూడి శ్రీనివాస్ ఈ మేరకు ప్రజలకు హామీ ఇచ్చారు. దీంతో తిరువూరుకు కొత్తకళ వచ్చిందని పలువురు ఎమ్మెల్యేను కొనియాడుతున్నారు.



## నారా లోకేష్ కు అభినందనలు తెలియజేసిన "ఆళ్ళ"



గన్నవరం (చైతన్యరథం): ఈనెల నాలుగవ తేదీన జరిగిన ఎన్నికల ఫలితాల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించడంతో పాటు... మంగళగిరి శాసనసభ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 91వేల భారీ మెజార్టీ సాధించిన నేపథ్యంలో గురువారం సాయంత్రం నారా లోకేష్ ను సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు కలిసి అభినందనలు తెలియజేశారు. ప్రఖ్యాత హనుమాన్ జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన స్వామివారి శేష వస్త్రాన్ని ఆశీస్సులను అందజేసి పూల బొకెతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు నారా లోకేష్‌తో మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తల ఐక్యంగా కృషిచేసి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావును 37,628 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. బాపులపాడు రంగన్నగూడెం గ్రామంలో యువగళం కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టి వైసీపీ వేధించినప్పటికీ రంగన్నగూడెం గ్రామపంచాయతీలో టీడీపీ 383 ఓట్లు ఆధిక్యం సాధించిందన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయానికి విశేషంగా కృషిచేసిన ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావును నారా లోకేష్ భుజం తట్టి అభినందించారు.

## ఏపీకి నిజమైన స్వాతంత్రం ఇప్పుడే వచ్చింది

**- గత ఐదేళ్ల జగన్ అరాచక పాలనను ప్రజలు మౌనంగా భరించారు : కొలికపూడి**




తిరువూరు (చైతన్యరథం) : ప్రజల్లో స్పందన చూస్తుంటే గత ఐదేళ్లగా జగన్ అరాచక పాలన మౌనంగా భరించి... చంద్రబాబు నాయకత్వంలో ఏపీకి నిజమైన స్వాతంత్రం వచ్చిందని భావిస్తూ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారని టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయాన్ని అందుకోవడం శుభసూచికమని, రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ఒక బాధ్యతగా, యజ్ఞంగా భావిస్తూ తిరువూరు నియోజకవర్గాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని కొలికపూడి తెలిపారు. ఎన్నికల ఫలి తాల్లో కూటమి విజయం సాధించడం పట్ల గంపలగూడెం మండలం, ఊటుకూరు నుంచి నెమలి శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం వరకు టీడీపీ శ్రేణులు, ప్రజలు చేపట్టిన పాదయాత్రలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అనంతరం నెమలి శ్రీవేణు గోపాల స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గడిచిన ఐదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేదని, ఇకపై రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు.

## సైకో పాలన పోయి.. సైకిల్ పాలన వచ్చింది

**- ఇకపై ప్రజలు సంతోషంగా ఉంటారు : యార్లగడ్డ సుచిత్ర**



విజయవాడ (చైతన్యరథం): ఎన్డీయే కూటమి రాష్ట్రంలో భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుమహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర అధ్వర్యంలో టీడీపీ శ్రేణులు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ సుచిత్ర మాట్లాడుతూ... సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదం తెలుగు మహిళలు రాష్ట్రంలోని ప్రతి గడపకు తీసుకువెళ్లారని, జగన్ రెడ్డి పాలనలో గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, ముఖ్యంగా మహిళలు ఎక్కువమంది బాధితులుగా మిగిలాన్నారు. చంద్రబాబు పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉంటారని, అమరావతి రాజధాని ఏకైక రాజధానిగా విరజిల్లుతుందని, అమరావతిలోని మహిళా రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు.

# అత్యధిక మెజార్టీ ఓట్లు సాధించి చరిత్రను సృష్టించిన నారా లోకేష్

- నారా లోకేష్‌కు అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు
- సమిష్టి కృషితో ఇంత ఘనవిజయాన్ని సాధించాం
- ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే నారా లోకేష్ లక్ష్యం
- నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నేతల వెల్లడి



మంగళగిరి (చైతన్యరథం): నియోజకవర్గంలో నారా లోకేష్ 91,447 ఓట్ల మెజార్టీతో సరికొత్త చరిత్రను సృష్టించారని టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గానికి చెందిన మూడు పార్టీల నాయకులు మీడియా సమావేశం నిర్వహించి సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో నారా లోకేష్‌ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో ఇంత ఘన విజయాన్ని సాధించామన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు చరిత్రనే తిరగరాసిందన్నారు. ఇది ప్రజా విజయమన్నారు. ఎన్డీయేతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని గుర్తించి ప్రజలు ఓట్లు వేశారని, వారి నమ్మకాన్ని నిలబెడతామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో విధ్వంసం అరాచకం తప్ప ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. అందుకే జగన్ ప్రతి పక్ష హోదాను కూడా కోల్పోయారని అన్నారు. మంగళగిరి నియోజకవర్గానికి నారా లోకేష్ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తారని చెప్పారు. అమరావతిలో రాజధాని నిర్మాణం, పోలవరం పూర్తిచేసి తీరతామని స్పష్టం చేశారు.

నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... మంచికి చెడుకి జరిగిన యుద్ధంలో ప్రజలు మంచి వైపు నిలబడ్డారన్నారు. రాష్ట్ర చరిత్రలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి 164 సీట్లలో అఖండ విజయం సాధించడం ఒక రికార్డు అని అన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది, పోలీసులు, జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్న నమ్మకంతో ప్రజలు ఓటు వేశారన్నారు. జగన్ ఐదేళ్ల పాలన అంతా అక్రమాలు, అన్యాయాలు దౌర్జన్యాలు, భూకబ్జాలతో సాగించి పరిపాలనను గాలికివదిలేశారన్నారు. జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేయడంతోనే భారీగా ఓడిపోవాల్సి వచ్చిందని చెప్పారు. నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గాన్ని భారతదేశంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు.

బీజేపీ రాష్ట్ర నాయకులు జగ్గారపు శ్రీనివాసరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో జగన్ తుగ్లక్ పాలనలో ప్రజలు విసుగుచెందారని, అందుకే తగిన గుణపాఠం చెప్పారన్నారు. 151 సీట్లు ప్రజలు ఇస్తే ముఖ్యమంత్రిగా జగన్ పాలన చేయలేకపోయారన్నారు. రాష్ట్రాభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఆగిపోయిన అభివృద్ధి పనులు అన్నింటినీ చంద్రబాబు నాయుడు కొనసాగిస్తారన్నారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గ్రహించిన ప్రజలు కూటమికి పట్టం కట్టారన్నారు.

## ఇప్పటికైనా వైసీపీ ఓటమిని హుందాగా అంగీకరిస్తే మేలు

- టీడీపీ అధినేత చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): ఇప్పటికైనా ప్రజలపై నిందలు వేయడం, సాకులుమాని వైసీపీ, జగన్‌రెడ్డి ఓటమిని హుందాగా అంగీకరిస్తే మేలని మాజీమంత్రి చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. ప్రజల విశ్వాసాన్ని కొనసాగించడమంటే మోసాల పునాదులపై ఎదిగి అబద్ధపు ప్రచారాలతో నెట్టుకొచ్చినంత సులువు కాదని ఇప్పటికైనా వాళ్లు తెలుసుకుంటే మేలున్నారు. చంద్ర బాబు వంటి అలుపెరగని పోరాటయోధుడిని అవమానించిన, అక్రమకేసులు పెట్టి అరెస్టు చేసిన రోజే వాళ్ల గొయ్యి వాళ్లే తవ్వుకున్నారని ఇంకా గ్రహించలేక పోతే ఎలా అని చురకలు వేశారు. కూటమి అద్భుత విజయం, రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుతో పాటు కేంద్రంగా కీలకశక్తిగా తెలుగు దేశం పార్టీ అవతరించిన నేపథ్యంలో గురువారం పార్టీ అధినేత చంద్రబాబును మర్యాదపూర్వక ంగా కలిశారు ప్రత్తిపాటి. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలోనే ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా చిలకలూరిపేట నుంచి 33 వేలకుపైగా ఓట్లతో గెలుపొందిన ప్రత్తిపాటిని చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి అయిదేళ్లుగా వైకాపా ఎన్ని ఇబ్బందులు పెట్టినా, పార్టీని ఎంతగా విచ్ఛిన్నం చేయాలని చూసినా కార్యకర్తలు, నాయకు ల్లో చంద్రబాబు నింపిన స్ఫూర్తే తమను మళ్లీ ఈ స్థాయిలో తలెత్తుకుని నిల్చునేలా చేసిందన్నారు.



భావితరాల బంగారు భవిష్యత్తుకు అహర్నిశలు శ్రమిస్తున్న అలుపెరుగని తెలుగు ప్రజల వెలుగు కెరటం, అమరావతి స్వాప్నికులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబునాయుడుని గురువారం ఉండవల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పచ్చ కండువతో సత్కరించిన అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపిన తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి.

# సమిష్టి కృషితో భారీ విజయం





- టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్ లను మర్యాదపూర్వకంగా కలిసిన నెట్టెం రఘురామ్

ఉండవల్లి (చైతన్యరథం) : గడిచిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి ప్రజలు ఊహించని తీర్పు ఇచ్చారని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ వ్యాఖ్యా నించారు. గురువారం ఉండవల్లిలోని చంద్రబాబుకు నివాసానికి చేరుకున్న ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. సమిష్టి కృషితోనే ఇంతటి భారీ విజయాన్ని సాధించామని, ఏపీ రాష్ట్రాభివృద్ధికి ఇకపై తిరుగుండదన్నారు. చంద్రబాబుపై వ్యక్తిగత దూషణ చేసినవారిని వదిలిపెట్టమని, చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తానన్న జగన్‌కు ఇప్పుడు ప్రతిపక్ష హోదా కూడా రాలేదన్నారు. రాజకీయాలకు జగన్ స్వస్తి చెబితే బాగు టుందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ఒక పార్లమెంట్ ఏడు నియోజక వర్గాలు భారీ మెజారి టీతో గెలవడం పట్ల అధినేత అభినందించిన తీరు ఎంతో సంతో షాన్ని ఇచ్చిందని... ఇకపై జిల్లాలో పేద ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కృషి చేస్తానని నెట్టెం రఘురామ్ తెలిపారు.

## గళ్ళా మాధవికి శుభాకాంక్షల వెల్లువ



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిచిన గళ్ళ మాధవికి అభినందనల వెల్లువ కొనసాగుతుంది. గురువారం కూడా పార్టీ శ్రేణులు, ప్రజలు, వివిధ వర్గాల నాయకులు,పలువురు అధికారులు ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరే విధముగా పరిపాలన అందిస్తానని గళ్ళా మాధవి హామినిచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శుకవాసి శ్రీనివాస్, సాలిమిటి మార్క్ ల జన్మదినాన్ని పురస్కరించుకోని కేక్ కట్ చేపించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీకాకుళంలో టీడీపీ నేతల సంబరాలు

శ్రీకాకుళం (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికల్లో అపూర్వ విజయాన్ని సొంతం చేసుకున్న కూటమి అభ్యర్థులను గురువారం ఆయా పార్టీల క్యాడర్ అభినందనలతో ముంచెత్తారు. వారి స్వగ్రామాలు, పార్టీ కార్యాలయాలకు వేలాది మంది టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు తరలివచ్చి బొకేలు, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చడంతో పాటు కేక్‌లు కట్ చేసి పంచిపెట్టి తమ అభి మానాన్ని చాటుకున్నారు. ఇచ్ఛాపురం నుంచి మూడో పర్యాయం ఎన్నికైన బెందాళం అశోక్‌కు సోంపేట మండలం కొర్లాం, కంచిలి, ఇచ్ఛాపురం, కవిటిలోని కొత్తకొజ్జిరియా జంక్షన్ లలో అపూర్వ స్వాగతం పలికారు. స్వగ్రామం రామయ్య పుట్టుగలో మహిళలు నీరాజనాలు పట్టారు. గ్రామదేవత శ్రీచింతామణి



అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పలాసలో గౌతు శిరీషను పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాల కూటమి నేతలు కలిసి అభినందించారు. శాసనాం హైవే వద్ద వాహనాల రాకతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పోలీ సులు బందోబస్తు నిర్వహించారు.